ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం | 04 ఏప్రిల్, 2024 | పేజీలు : 08

## వడదెబ్బకు దూరంగా ఉందాం గోడ పత్రిక విడుదల



**ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధిః** వడదెబ్బకు దూరంగా ఉందామనే గోడ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి బుధవారం నాడు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో తీవ్రమైన ఎండలు, వేడిగాలుల కారణంగా ప్రజలు వడదెబ్బకు గురైయ్యే ప్రమాదం ఉన్నదన్నారు. ప్రజలందరూ వడదెబ్బకు గురికాకుండా ఉండాలంటే తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మద్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం

తరువాయి 5లో

# పాఠశాలలో మౌలిక వసతుల పనులను త్వరగా పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** మన స్కూల్, మన పిల్లలు బంగారు భవిష్యత్తు కోసం చేపడుతున్న పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనులను పాఠశాలలు పున:ప్రారంభం నాటికి పూర్తి చేసి కొత్తదనం కనిపించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయపు సమావేశపు హాలులో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన, ఏకరూప దుస్తులు (యూనిఫామ్స్) కుట్టుట, మరుగుదొడ్ల నిర్మాణం, మరమ్మత్తులు, విద్యుత్ సౌకర్యం తదితర అంశాలపై యంపిడిఓలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఏపియంలు, జిల్లా, మండల మహిళా సమాఖ్యల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురువారం మండలస్థాయిలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్లు, మండల ప్రత్యేక అధికారులు, యంపిడిఓలు, యంపిఓలు, ఇంజనీరింగ్, మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఏపియంలు, మహిళా సమాఖ్యల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహించి పాఠశాలల్లో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు కల్పనపై సమావేశం నిర్వహించాలని తెలిపారు. ప్రతి పాఠశాలను పరిశీలించి చేపట్టాల్సిన పనులకు అంచనా ప్రతిపాదనలు తయారు చేసి వారంలో నివేదికలు అందచేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ద్వారా ప్రభుత్వ పాఠశాలలో



మౌలిక వసతులు కల్పన పనులు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యుత్, మంచినీరు, మరుగుదొడ్లు, మరమ్మత్తులు వంటి మౌలిక సదుపాయాలు కల్పించి పాఠశాలాలను సుందరంగా, ఆహ్లాదకరంగా తయారు చేయాలని తెలిపారు. గ్రామంలోని మహిళా సంఘాల ద్వారా విద్యార్థులకు ఏకరూప దుస్తులు (యూనిఫామ్స్) కుట్టించాలని అన్నారు. పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిసరాలు పరిశుభ్రం చేసి ఆహ్లాదకరంగా తయారు చేయాలని తెలిపారు. పాఠశాలలో మురుగునీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి మురుగునీరు నిల్వాలు లేకుండా పరిశుభ్రం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 450 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని వాటిలో 149 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, మిగిలిన 301 పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటిల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పనకు పనులు చేపట్టాలని తెలిపారు. చేపట్టనున్న పనులకు మూడు దశల్లో ఫొటోలు తీయాలని అవి పనులు ప్రారంభం సమయంలో, పనులు జరుగుతున్న సమయంలోను, పూర్తి అయిన పనుల యొక్క ఫొటోలతో డాక్యుమెంట్ తయారు చేయాలని తెలిపారు. ఏప్రిల్ 13వ తేదీ నుండి పనులు నప్రారంభం కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పనుల్లో నాణ్యత పర్యవేక్షణ భాధ్యత మహిళా స్వయం సహాయక సంఘాల దేనని సంగాలదేనని అన్నారు. ఈ సమావేశంలో జడ్పి సీఈవో విజయలక్ష్మి, డిఆర్‌డిఓ నరేష్, జిల్లా విద్యాశాఖ అధికారి రామ్ కుమార్, డిపిఓ నారాయణరావు, సెక్టోరల్ అధికారి కిషన్ రావుతో పాటు మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, జల మహిళా సమాక్య అధ్యక్ష కార్యదర్శులు బండారి మంజుల, స్వరూప, ప్రధానోపాధ్యాయులు, ఏపీఎంలు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** జిల్లాలో పండించిన ప్రతి నాణ్యమైన గింజను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా జరగాలని, జిల్లాలో దాదాపు 85 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 144 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పూర్తి స్థాయిలో 144 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 కంటే తక్కువ తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల ధాన్యం నాణ్యతను వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించి ధృవీకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లయ్ మేనేజర్ రాంపతి, డిఏఓ విజయ్‌చంద్ర, డిసిఓ సర్దార్‌సింగ్, అడిషనల్ డిఆర్‌డిఏ బాలస్వామి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవికుమార్, ఎల్‌డిఎం రాజ్‌కుమార్, పాల్గొన్నారు.



## ఈవిఎంల మొదటి రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం ల మొదటి రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ పేర్కొన్నారు. లోకసభ ఎన్నికల నేపధ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బుధవారం నియోజక వర్గాల వారీగా సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, మెదక్, నర్సాపూర్, సంగారెడ్డి , పటాన్ చేరువు లకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యునిట్లు, వి.వి.ప్యాట్ల మొదటి రాండమైజేషన్ ను ఈఎంఎస్ వారు రూపోందించిన సాఫ్ట్ వేర్ ను వినియోగిస్తూ ఆన్లైన్ లో జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి విడుత రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా లోని మెదక్ నియోజకవర్గం, నర్సాపూర్ నియోజక వర్గలకు 584 పోలింగ్ కేంద్రాలకు సంబందించిన మొత్తం బ్యాలెట్ యూనిట్లు 729 కంట్రోల్ యూనిట్స్ 729 (125 శాతం), వివి ప్యాడ్స్ 816 (140 శాతం) ల మొదటి విడత ర్యాండమైజేషన్ లో ఎన్నికల నిబంధనల మేరకు కేటాయించడం జరిగిందని అన్నారు. లోక్ సభ ఎన్నికల నిర్వహణలో నాలుగు జిల్లాల రేట్ చార్ట్ లను రూపొందించి సంబంధిత జిల్లాలకు పంపించడం జరిగిందని, త్వరలో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 ఆసంబ్లీ సెగ్మెంట్లలో ఏకరూప ధరల పట్టికను ధృవీకరించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు ,జిల్లా నోడల్ అధికారులు ఎన్నికల పర్యవేక్షకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వరి కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/కొడిపలి: రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారిని సరస్వతి పేర్కొన్నారు. బుధవారం ఐకెపి కొనుగోలు కేంద్రాలకు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండలంలోని పీర్య తాండ, పీర్ల తండా, కుకుట్లపల్లి, సలభత్పూర్, గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారిని సరస్వతి మాట్లాడుతూ రబీ సీజన్ లో రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లను అమ్ముకోవాలని ఆమె అన్నారు. జిల్లాలో ఐకెపి ద్వారా 96 సెంటర్లను ప్రారంభిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా మహిళలు సెంటర్లను నిర్వహిస్తారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ప్రభుత్వం క్వింటాలకు ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2203, బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2183 నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ మండల అధికారి స్వప్న జాదవ్ డీపీఎం మోహన్ ఏపిఎం సంగమేశ్వర్ సి సి నాగరాజు మహిళా సంఘాల గ్రామ అధ్యక్షురాలు లలిత సువర్ణ గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం



ప్రజాపక్షం/గోవిందరావుపేట: మండలంలోని చల్వాయి గ్రామంలో ఎర్రబెల్లి రమేష్ కుమార్తె దురదృష్టవశాత్తు ఆత్మహత్య చేసుకొని మరణించడంతో బాధిత కుటుంబాన్ని చల్వాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు ఎర్రబెల్లి పూజ కుటుంబాన్ని సందర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గోవిందరావుపేట మండల ప్రధాన కార్యదర్శి, చల్వాయి గ్రామ మాజీ ఉప సర్పంచ్ తేళ్ల హరిప్రసాద్, ఎంపిటిసి చాపల ఉమాదేవి, కాంగ్రెస్ పార్టీ చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షుడు వేల్పుగొండ ప్రకాష్, మాజీ వార్డు సభ్యురాలు ఏదుల రాధిక, కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ మండలాధ్యక్షుడు పడిదల సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజ్జ సురేష్, చిక్కుల వెంకటేష్, బల్లెం ముత్తయ్య, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## క్రోధి నామ సంవత్సర పంచాంగ పుస్తకం ఆవిష్కరణ



ప్రజాపక్షం/పాపన్నపేట: యక్రోధి నామ సంవత్సర పుస్తకావిష్కరణను ధూప దీప నైవేద్యం జిల్లా అధ్యక్షుడు సలాక రాజేశ్వర్ చేతుల మీదుగా పుస్తక ఆవిష్కరణ చేశారు. బుధవారం మండల పరిధిలోని కుర్తివాడ లోనీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ధూప దీప నైవేద్యం అర్చక సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరణ జరిగగా అర్చకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతినిత్యం దేవాలయంలో పూజలు చేయడం వల్ల మన రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రతి అర్చకుడికి ఏదైనా సమస్య ఉన్న రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ శర్మను, బసవలింగప్ప, జంగం సోమేశ్వర్, ప్రవీణ్ శర్మ, గుడి చంద్రశేఖర్, రాధాకృష్ణ, శ్యాంసుందర్, ప్రబలింగం, శివకుమార్, రవి, శ్రీవాళ్ల గణేష్ శర్మ, రమేష్ శర్మ, విశ్వనాథం శర్మ, బసవప్ప, సంగమేశ్వర్, సంతోష్ కుమార్, రామచందర్ సుదర్శన్, నవీన్, దేవాలయ అర్చకులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలి



ప్రజాపక్షం/కొమురవెల్లి: సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జాంగిర్‌ను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు.బుధవారం ఐనాపూర్ గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశం అత్యంత క్లిష్ట పరిస్థితులలో ఉన్నదని దేశాన్ని పాలిస్తున్న నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వం దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందన్నారు.బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద కార్పొరేటీకరణ ప్రైవేటీకరణ విధానాలపై నికరంగా పోరాటం చేస్తున్న పార్టీ సిపిఎం పార్టీ అన్నారు.పార్లమెంటులో వామపక్షాల బలం తగ్గడంతో గత పది సంవత్సరాల కాలం నుండి కార్పొరేట్ శక్తులు వారికి అనుకూలమైన చట్టాలు పార్లమెంటులో ఆమోదించుకున్నాయని దీనితో దేశంలో ప్రజానీకం రైతాంగం కార్మిక వర్గం అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేసే పనిలో బీజేపీ ప్రభుత్వం ఉందన్నారు.రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జాంగిర్‌ను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పుల్లంపల్లి సాయిలు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, అత్తిని శారద, తాడూరు రవీందర్, తేలు ఇస్తారి, నరసవ్వ, రాజు, యాదగిరి, పోశయ్య, ఎల్లయ్య, రవి, నవనీత, మంజుల, కనుకవ్వ, లింగవ్వ, ఇందిరా,బీడీ కార్మికులు, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని నిర్మాణాలను తొలగించిన సిబ్బంది



ప్రజాపక్షం/నెక్కొండ: నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీలో అనుమతులు లేకుండా చాలా మంది వారి వారి ఇంటి ముందు గ్రామ పంచాయతీ సైడ్ డ్రైనేజీలపై అక్రమంగా గ్రామ పంచాయతీ నుండి ఎలాంటి అనుమతి లేకుండా నిర్మించిన నిర్మాణాలను గ్రామ పంచాయతీ సిబ్బందిచే తొలగిస్తున్నామని, మురికి కాలువలు క్లీన్ చేయడానికి మురికి కాలువలపై సిమెంట్ బిల్లలు, మెట్లు నిర్మించడంతో, సిబ్బందికి ఇబ్బందిగా మారింది. దీనితో మురికి నీరు, చెత్త పేరుకుపోయి దుర్గంధపు వాసన, దోమలు తయారవుతున్నాయని, ఎన్ని పర్యాయాలు తెలిపిన కుటుంబ యజమానులు సిమెంట్ బిల్లలు మెట్లు తొలగించకపోవడంతో మా సిబ్బందిచే మేమే తొలగిస్తున్నామని గ్రామ కార్యదర్శి సదానందం విలేకరుల సమావేశంలో తెలిపారు.

## తల్లిని దేశాన్ని సమానంగా గౌరవించే వ్యక్తి ఛత్రపతి శివాజీ

ప్రజాపక్షం/నెక్కొండ: దేశంలో ప్రతి భారతీయుడు తల్లిని దేశాన్ని సమానంగా రెండింటిని గౌరవించే వ్యక్తులు సహజం అందులో చత్రపతి శివాజీ ముందు వరుసలో ఉంటారని యువజన కాంగ్రెస్ నాయకుడు చల్లా శ్రీపాల్‌రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శివకుమార్‌లు అన్నారు. ఏప్రిల్ 3న శివాజీ వర్ధంతిని పురస్కరించుకొని వారు చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం మాట్లాడుతూ భారతీయులకు ఆదర్శ పురుషులు శ్రీరాముడు ఎంతో ఛత్రపతి శివాజీ కూడా అంతేనని శివాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలని అప్పుడే సరైన మార్గంలో యువత నడుస్తుందని తద్వారా తల్లికి దేశానికి గౌరవం లభిస్తుందని వారన్నారు. ఛత్రపతి శివాజీ భారతీయులు కు ఉమ్మడి ఆస్తి లాంటివాడని, శివాజీ అందరివాడని కొందరివాడిగా కొందరు చిత్రీకరించడం బాధాకరమని వారన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలి




ప్రజాపక్షం/నర్సంపేట: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని చిత్తుగా ఓడించాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు సూడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. నర్సంపేట పట్టణంలోని కాకతీయనగర్‌లోని పేదలు ఇళ్ల నిర్మించుకోని మూడుసంవత్సరాలు పూర్తి చేసుకోని నాల్గొవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వార్షికోత్సవ సభను సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని బిజెపి అధికారంలోకి వచ్చి పదేళ్లు పూర్తియినప్పటికి అట్టడుగుల ఉన్నటువంటి వ్యవసాయ కార్మికులు, దళితులు, పేదలు, కార్మికులు, నిరుద్యోగం, విద్య, వైద్యం లాంటి అనేక సమస్యలను విస్మరిస్తూ ఈ దేశంలో ప్రజలు నిర్మించుకున్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, బ్యాంకింగ్, బిఎస్ఎన్ఎల్, విమానయానం, రైల్వేలు, బొగ్గు ఉత్పత్తి చేసే సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పన్నంగా అప్పజెప్పడం కోసం ప్రైవేటీకరణ చేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూనుకుందని, అందులో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తంగా కారు చౌకగా అదాని కంపెనీకి అప్పజెప్పోందని, రాబోయే రోజుల్లో బిజెపి అధికారంలోకి వస్తే దేశంలోని అన్ని రాష్ట్రాల్లో మతకలహాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల రంగయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి, ములుగు జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, పట్టణ నాయకులు కందికొండరాజు, మండల అశోక్, నాయకులు జగన్నాథం, యాకలక్ష్మీ, వెంకన్న, మల్లయ్య, రజిత, మల్లేష్, మహేష్, రజిత, రాణి, ప్రభ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ హుండీ ఆదాయం రూ.5.48 లక్షలు



ప్రజాపక్షం/కొడిపల్లి: తునికి నల్ల పోచమ్మ హుండీ ఆదాయం రూ.5.48 లక్షలు వచ్చిందని ఆలయ ఈవో మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం తునికి నల్ల పోచమ్మ హుండీ ఆదాయం భక్తుల మధ్య లెక్కించారు. 81 రోజుకు సంబంధించిన హుండీ ఆదాయం లెక్కించగా వచ్చిన ఆదాయం ఆలయ అభివృద్ధి కోసం ఖర్చు చేయడంతో పాటు దేవాదాయశాఖ ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఆలయ ఈవో శివ రుద్రప్ప, తునికి ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, సిబ్బంది రాజు, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, హనుమల్ల రాములు, మహేందర్ నాయక్ , శ్రీకాంత్ రెడ్డి, పర్వతాలు తాళ్ళ నారాయణరెడ్డి, ఎంపిటిసి సాజిదా పాషా భక్తులు గ్రామస్తులు ఉన్నారు.

## ఈనెల 7న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

ప్రజాపక్షం/మహా ముత్తారం: మహాముత్తారం తెలంగాణ మోడల్ స్కూల్ లో చదువుకునేందుకు నిర్వహించే ప్రవేశ పరీక్షను ఈనెల 7 వ తేదీన పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎ.రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 20242025 విద్యాసంవత్సరానికి గాను మహాముత్తారం మండల పరిధిలోని దొబ్బలపాడు లో గల తెలంగాణ ప్రభుత్వ మోడల్ స్కూల్ లో 6 వ తరగతి నుండి 10 వ తరగతుల్లో ప్రవేశానికి నిర్వహించే పరీక్షను ఏప్రిల్ 7వ తేదీన నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.6 వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 7వ తరగతి నుండి 10వ తరగతి ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందని వారు పేర్కొన్నారు. అభ్యర్థులు ఏప్రిల్ 1వ తేదీ నుండి తెలంగాణ మోడల్ స్కూల్ వెబ్సైట్ నుండి హాల్ టికెట్స్ ని పొందవచ్చని వారికి కేటాయించిన కేంద్రంలో పరీక్షా రాయాల్సి ఉంటుందన్నారు. ప్రవేశ పరీక్ష సమయానికి గంట ముందుగానే విద్యార్థులు చేరుకోవాలని కోరారు. పరీక్ష హాల్ లోకి హాల్ టికెట్, పరిక్ష పాడ్, బాల్ పాయింట్ పెన్స్, వాటర్ బాటిల్ తప్ప మారె ఇతర స్టేషనరీ అనుమతించేది లేదన్నారు.

## గంగుల నర్సయ్య సంస్మరణ సభ



ప్రజాపక్షం/నర్సంపేట: నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి గ్రామశివారులోని నర్సింగాపురం గ్రామానికి చెందిన అమరుడు కామ్రేడ్ గంగుల నర్సయ్య సంస్మరణ సభను మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు కామ్రేడ్ ఈర్లపైడి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. గంగుల నర్సయ్య సేవలు మరువలేనివని, ఆయన ఆశయసాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో యాక్షన్‌ప్లాన్ రూపొందించాలి



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ప్రతి గ్రామంలో క్షేత్రస్థాయిలో యాక్షన్ ప్లాన్ రూపొందిస్తు ప్రతి గ్రామ పంచాయితి స్థాయిలో చలివేంద్రాలను ఏర్పాటుచేయాలని మండల ప్రత్యేకాధికారి, డీఏవో వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేధికలో మండలంలోని ప్రత్యేక అధికారులతో, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు, మండల సమాఖ్య అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎస్ ఆదేశాల మేరకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా రెండు నెలల్లోపు పాఠశాలల మరమ్మత్తుల పనులను వేగవంతంగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వీవోలు పాఠశాలలను సందర్శించి సమస్యలను గుర్తించాలన్నారు. ఈ కమిటీకి చైర్మన్‌గా మహిళా సంఘాల అధ్యక్షులు, కన్వీనర్‌గా హెడ్ మాస్టర్ ఉంటారన్నారు. తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. తాగునీరు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసినప్పటికీ పూర్తిస్థాయిలో కేంద్రాలను ఏర్పాటుచేయాలని, వేసవి సందర్భంగా రైతులకు, నిర్వాహకులకు, సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రతి మండలం నుంచి ఎంపీడీవోలు, ఎంపీవోలు యాక్షన్ ప్లాన్ తయారుచేయాలన్నారు. ఉపాధిహామీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయితిలో చలివేంద్రాలను ఏర్పాటుచేయాలని, వాటి వద్ద పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంపీడీవో రఘురామకృష్ణ, తహశిల్దార్ విశాలాక్షి, మండల వైద్యాధికారి సిద్దార్థరెడ్డి, డాక్టర్ శరత్‌కుమార్, ఇంచార్జి విద్యాధికారి డీవీఎల్ఎన్ మూర్తి, ఉపాధిహామీ ఏపీవో కృష్ణ, పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను త్వరితగతిన పూర్తిచేయాలి



**ప్రజాపక్షం/కమలాపూర్ :** కమలాపూర్ మండలంలోని పంగిడిపల్లి, వంగపల్లి గ్రామాలలో పాఠశాలలను మండల ప్రత్యేక అధికారి బి. రవి అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా మండలంలోని 39 పాఠశాలల్లో మౌళిక వసతులు అభివృద్ధి చేసేందుకు సుమారుగా ఒక కోటి తొబ్బై లక్షల రూపాయలు అభివృద్ధి పనులు చేయుటకు గాను వెచ్చించిన నిధులు, చేపట్టే పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు, మండల పంచాయతీ అధికారి జి. విమల, పంచాయతీ రాజ్ ఇంజనీర్ మధుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టబడినటువంటి పనుల్నింటిని అతి త్వరలో పూర్తి చేయాలని ఎంపిడివో సూచించారు. ఈ సందర్శనలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుల సమన్వయ సమావేశం



**ప్రజాపక్షం/సంగెం:** మండల కేంద్రంలోని శాంతి సమాఖ్య భవనంలో బుధవారం ఎంఎస్ ఈసీ సమావేశం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్, కన్వీనర్ల సమావేశం ఎంఎస్ అధ్యక్షురాలు కల్యాణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల సానిటేషన్, పారిశుద్ధ్యం, తరగతి గదుల మరమ్మతులు, ఎలక్ట్రిసిటీ లైటింగ్, తాగునీటికి సంబంధించిన పనులు చేయడంపై అవగాహన కల్పించారు. వీఓ అధ్యక్షులతో పాఠశాల హెచ్‌ఎంల కమిటీలు పూర్తి చేసి జాయింట్ అకౌంట్స్ రేపటి లోగా ఓపెన్ చేయాలన్నారు. ఆరు రకాల సెల్ఫ్ ఆఫ్ వర్క్స్, ఎంపీ ఎన్నికల నాటికి పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీఓ రేణుకాదేవి, డీపీఎం దయాకర్, ఏఈ పీఆర్ రమేశ్‌కుమార్, ఎంఈఓ విజయ్‌కుమార్, డీపీఎం భవాని, ఎంఎన్‌ఓ నర్సింహాచారి, ఏపీఎం కిషన్, డీడబ్ల్యూఓ నుంచి పావని, సెర్ప్ సిబ్బంది, వీఓ అధ్యక్షులు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ నుండి రక్షణ కల్పించాలి



**ప్రజాపక్షం/కమలాపూర్:** వేసవిలో ఎండ తీవ్రత నుంచి ఉపాధి హామీ పనులు చేసే కూలీలకు వడదెబ్బ తగలకుండా సంబంధిత అధికారులు సౌకర్యం కల్పించాలని ఎంపిడివో బాబు సూచించారు. మండలంలోని పంగిడిపల్లి గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉపాధి హామీ పథకంలో నడుస్తున్న చెరువు పూడిక తీయడం వల్ల చెరువుల నీటి నిల్వ సామర్ధ్యం పెరిగి, రైతుల పంట పొలాలలకు లబ్ధి చేకూరడంతో పాటు భూగర్భ జలాలు పెరుగునని పూడిక మట్టిని రైతులు వ్యవసాయ భూములలో వేయడం వల్ల భూసారం పెరుగునని తెలిపారు. పరిశీలనలో భాగంగా కూలీలకు కింది సూచనలు చేయడం జరిగింది. ఉదయం 6 గంటలకే పని ప్రారంభించాలని, తప్పనిసరిగాప్రతి రోజు కనీసం నాలుగు నుంచి ఐదు గంటల పాటు పనిచేసినచో వేతనం రూ. 300 పొందే అవకాశం ఉన్నదని తెలిపారు. రూ. 300 వేతనం పొందదడం వలన వంద రోజులకు 30వేలు సంపాదంచుకునే అవకాశం ఉన్నదని, కావున ప్రతి ఒక్క కూలీ తప్పనిసరిగా 300 రూపాయల వేతనం పొందే విధంగా ఉపాధీ హామీ సిబ్బంది ఇచ్చిన కొలతల ప్రకారం పనిచేయాలని సూచించారు. ఒకవేళ ఉదయం ఎండవేడి ఎక్కువగా ఉంటే సాయంత్రం కూడా ఉపాధీ హామీ పనులు చేసుకోవచ్చని సూచించారు. ఏపివో రమేష్, పంచాయతీ కార్యదర్శి, ఉపాధీ హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చల్లా దంపతుల వివాహ వార్షికోత్సవం



**ప్రజాపక్షం/హన్మకొండటౌన్:** పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ నగరంలోని భద్రకాళీ ఆలయంలో చల్లా దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హన్మకొండ పట్టణంలోని చల్లా ధర్మారెడ్డి స్వగృహంలో నియోజకవర్గంలోనివివిధ మండలాల నుండి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద ఎత్తున తరలి వచ్చి పూలమాల, బొకేలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. గీసుకొండ మండల నాయకులు పూలమాలలతో చల్లా దంపతులను సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పోలీసు ధర్మారావు, బీఆర్ఎస్ నాయకులు వీరగోని రాజ్‌కుమార్, జైపాల్ రెడ్డి, కార్పోరేటర్లు సుంకరి మనీషా శివకుమార్ గద్దె బాబు, సొసైటీ చైర్మన్‌లు రడం శ్రీధర్,కొల్లూరు రవిందర్, మండల వీరస్వామి,యూత్ నాయకులు పాల్గొన్నారు.అలాగే ఆత్మకూరు మండల నాయకుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి, నాయకులు నత్తి సుధాకర్, పెరుమాండ్ల బిక్షపతి, కలకోటి రాజేష్, నత్తి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు

## రైతులకు నీళ్ళు ఇస్తారా.... నన్నే గేట్లు ఎత్త మంటారా



**ప్రజాపక్షం/కమలాపూర్ :** తెలంగాణ రైతులకు సాగు నీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే హుజురాబాద్ నియోజకవర్గంలోని 106 గ్రామాలకు మరో తడి కోసం నీళ్ళు అందించాలని, నీళ్ళు ఇవ్వకపోతే స్వయంగా తానే గేట్లు ఎత్తుతానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నియోజకవర్గంలోని కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం గ్రామంలో మొక్కజొన్న ఎండుతున్న తీరును చూసి రైతుల పక్షాన మాట్లాడుతూ... ప్రభుత్వం చెప్పిన విధంగానే రైతులు పంటలు వేసుకున్నప్పటికి సకాలంలో నీళ్ళు అందించక పోవడంతో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేసీఆర్ హయంలో గత పది సంవత్సరాలుగా నీళ్ల కోసం రైతులు ఏనాడు రోడ్లు ఎక్కలేదని అన్నారు. కేసీఆర్ పదవి నుండి పక్కకు తప్పుకోగానే రైతులను ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడలేదని అన్నారు. త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇంతకింత అనుభవిస్తుందని అన్నారు. రైతుబంధు పూర్తిస్థాయిలో పడలేదని, దాంతో పాటు రైతుభీమా, రుణమాఫీ, బోన్ ఇస్తామని చెప్పి రైతులను నట్టేట ముంచారని అన్నారు. వెంటనే సాగు నీళ్ళు ఇవ్వకపోతే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల కోసం వస్తే ప్రజలు కాంగ్రెస్ నాయకుల్ని ఉరికిస్తారని అన్నారు. నియోజకవర్గం మొత్తంలో ఒక్క ఎకరం ఎండిన చూస్తూ ఊరుకోనని ఆయన హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట ఎస్‌సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ సంపత్ రావు, జడ్‌పిటిసి కళ్యాణి లక్ష్మ ణ రావు, పిఏసిఎస్ డైరెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, మాజీ జడ్‌పిటిసి నవీన్, మర్రిపల్లి గూడెం మాజీ సర్పంచ్ విజయ్ కుమార్, మాజీ సర్పంచులు రమేష్, ఏకే తో పాటు రైతులు గ్రామస్థులు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఇమ్మడి సామ్యూల్ సంతాపసభ



**ప్రజాపక్షం/నర్సంపేట:** నర్సంపేట పట్టనంలోని ప్రభుత్వ డిగ్రీ (అటానమస్) కళాశాలలో బీఏ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఇమ్మడి సామ్యూల్ గత ఆదివారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఈసందర్భంగా సామ్యూల్ మృతికి సంతాపసభను కళాశాలలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ మల్లం నవీన్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను రాయితీనీ సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వర్ధన్నపేట మున్సిపల్ ప్రజలు ఇంటి పన్ను రాయితీని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జోన అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 20242025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్ను పై 5 రిబెట్ (మాఫీ) అవకాశం ఇచ్చిందని తెలిపారు. ఏప్రిల్ 31 2024 వరకు ఇంటిపన్ను పై 5 తగ్గించి తీసుకోవడం జరుగుతుందన్నారు.ఇట్టి అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## కడియంను కలిసిన డిహెచ్‌పిఎస్ నాయకులు



**ప్రజాపక్షం/హన్మకొండటౌన్:** హన్మకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయానికి విచ్చేసిన స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని హన్మకొండ, వరంగల్ జిల్లాల డీహెచ్‌పిఎస్ నాయకులు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా డీహెచ్‌పిఎస్ నాయకులు వరంగల్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కడియం కావ్య గెలుపుకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు కొట్టెపాక రవి, హన్మకొండ జిల్లా డీహెచ్‌పిఎస్ కార్యదర్శి రొంటాల దేవా,వరంగల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సంఘీ ఎలేందర్, జన్ను రవి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/వేలేరు:** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం రైతులు పండించిన పంటలను మధ్యధళారీలకు అమ్ముకొని మోసపోకుండా ఉండడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాను ప్రారంభిస్తున్న వేలేరు మండలంలోని రైతులు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను వినియోగించుకోవాలని వేలేరు మండల ఎంపిడిఒ లక్ష్మి ప్రసన్న,ఐకెపి ఎపిఎం జయసుధ అన్నారు,బుధవారం వేలేరు మండలంలోని పీచర,కన్నారం,వేలేరు గ్రామాలలో ఎపిఎం జయసుధ ప్రారంబించగా సోమవారం ఎంపిడిఒ లక్ష్మి ప్రసన్న సోడశపల్లి,గుండ్లసాగర్,మల్లికుదుర్ల గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించారు కార్యక్రమంలో ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న,ఎపిఎం జయసుధ,సిసి లు అశోక్,నిత్యానందం,విఒఎలు,మహిళాసమాఖ్యసభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్ట్ వద్ద నగదు స్వాధీనం



ప్రజాపక్షం/లింగాలఘణపురం: మండలంలోని జీడికల్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా బుధవారం చెక్‌పోస్ట్ ఏర్పాటుచేసి వాహనాలు తనిఖీ చేస్తుండగా యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మడిపడిగె గ్రామానికి చెందిన వ్యక్తి హైదరాబాద్‌లోని తన ఇంటి స్థలాన్ని కొనుగోలు చేసి వస్తుండగా చెక్‌పోస్ట్‌లో తనిఖీ చేయగా రూ.1లక్ష నగదు పట్టుకోవడం జరిగిందని ఎస్ఐ సీహెచ్ రాజు అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అతని వద్ద ఎలాంటి ఆధారాలు లేవని దీంతో నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ ఎన్నిక



ప్రజాపక్షం/లింగాలఘణపురం: స్టేషన్‌ఘనపూర్ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు మండలంలోని బండ్లగూడెం కాంగ్రెస్‌పార్టీ నూతన గ్రామశాఖను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మద్దెల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా ప్యాట సందీప్, ప్రధాన కార్యదర్శిగా రాపోలు అశోక్, కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు మెంబర్ చల్ల గోపాల్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు నవీన్, యూత్ ఉపాధ్యక్షులు గైనరాజు, మద్దెల మధు, యూత్ కార్యదర్శిగా గట్టగల్ల మహేందర్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ విజయానికి సమిష్టిగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొల్లూరు శివ, మండల ఇంచార్జి బూడిద సదానందం, నాయకులు, పాల్గొన్నారు.

## బిజెపి సోషల్ మీడియా కన్వీనర్‌గా రాజేశ్వర్ రెడ్డి

ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్: జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బీజేపీ ఐటి అలాగే సోషల్ మీడియా కన్వీనర్ గా మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన తాటిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి నియామక



పత్రాన్ని రాజేశ్వర్ రెడ్డికి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీని బూతు స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు కృషి చేస్తాన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షునికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మల్లన్న సన్నిధిలోఅద్దంకి నాగేశ్వర్



ప్రజాపక్షం/వర్ధన్నపేట: వర్ధన్నపేట మండలం లోని మల్లికార్జున స్వామి దేవాలయం లో బుధవారం ఆలయ కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వర్ కుటుంబ సమేతంగా మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, పెద్దపట్నం వేసి స్వామివారి మొక్కులు చెల్లించారు. కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని పెద్ద పట్నం వేసి జరిగిందని అద్దంకి నాగేశ్వర్ రావుతెలిపారు. ఈ కార్యక్రమంలో ఉగ్గు పూజారులు, ఆలయ పూజారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నేడు "సిద్దిపేట జిల్లా స్థాయి నాయిబ్రాహ్మణ సదస్సు"

ప్రజాపక్షం/మద్దూరు/ధూళిమిట్ట: రాష్ట్ర నాయకత్వాలతో సంబంధం లేకుండా స్వతంత్రంగా సిద్దిపేట జిల్లా సంఘం నిర్మాణం చేస్తున్నట్లు, నేడు సిద్దిపేట జిల్లా కేంద్రంలో జిల్లాలోని 25 మండలాలు 5 పట్టణాలతో కలిపి నిర్వహిస్తున్న సిద్దిపేట జిల్లా స్థాయి నాయి బ్రాహ్మణ సదస్సును విజయవంతం చేయాలని ఆసంఘం జిల్లా నిర్మాణ సమితి నాయకులు కొండూరి సతీష్ కుమార్, సింగిరాల కనుకయ్య, కోత్వాల్ యాద నరేందర్, అల్లుల స్వామి, జాలిగామ విధ్యాకర్ సింగిరాల శ్రీనివాస్‌లు తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ... రోజురోజుకు ఆర్థికంగా చితికిపోతూ... మైనార్టీలోకి పడిపోతున్న తమ నాయిబ్రాహ్మణ కులస్తులను ఆదుకోవడానికి, రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో అన్ని కులాలకు సముచిత స్థానం అందిస్తున్న, తమ మంగళి కులస్తులు మాత్రం మైనార్టీలోకి (రోజురోజుకు కుంటుపడుతున్నారు.) పడిపోతున్నారని వారి అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని, కార్పోరేషన్ ఏర్పాటు చేసి తక్షణ సహాయం ప్రకటించి ప్రతి కుటుంబానికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ప్రతి కుటుంబానికి 1 లక్ష రూపాయల 100 శాతం సబ్సిడీతో అందించాలని అన్నారు. వైద్యవృత్తిని ప్రపంచానికి పరిచయం చేసిన వృత్తిగా, నేటి దాక్ష్రకు తీసిపోకుండ ప్రత్యక్ష సేవలు చేసే కులవృత్తి దారులు నాయి బ్రాహ్మణులు అని, ఆరోగ్య విషయంలో రాజీలేని సేవలు చేసే తమ నాయిబ్రాహ్మణులకు నేడు భరోసలేని జీవితాలు



జరుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పక్కన ఉన్న రాష్ట్రాలలో నాయిబ్రాహ్మణులకు పలు విధాలుగా ప్రభుత్వాలు ఆదుకుంటూ, ప్రభుత్వం ప్రత్యేక్షంగా పరోక్షంగా చట్టసభల్లో అవకాశాలను కూడ కల్పిస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణలో కూడ ఇక్కడి ప్రభుత్వం తమ కులంకు ఆర్థిక భరోసాతో పాటుగా, నామినేటెడ్ పదవులు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా నాయిబ్రాహ్మణ కులస్థులు, గ్రూపులు కాకుండా ఐక్యతతో ఒకే కులం ఒకే సంఘం ఒకే నాయకత్వం దిషగా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని జిల్లా నిర్మాణ సమితి నాయకులు కోరారు. రాష్ట్రంలోని అనేక సంఘాలను ఒకే తాటిపైకి తీసుకరావడానికి సిద్దిపేట జిల్లా సంఘం ఆదర్శంగా నిలువడానికే, నేడు రాష్ట్ర నాయకత్వాలతో సంబంధం లేకుండా స్వతంత్రంగా సిద్దిపేట జిల్లా సంఘం నిర్మాణం చేస్తున్నట్లు సమితి సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐకేపీ మహిళా సమాఖ్య ద్వారా స్టేషన్ ఘనపూర్ మండల పరిధిలోని తాటికొండ, కొత్తపల్లి,శివునిపల్లి, పాముసూరు, తానేదార్ పల్లి, అక్కపల్లిగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీడీఓ ఉమాదేవి, ఏపీఎం కుమారస్వామి ప్రారంభించారు. అదేవిధంగా పీఏసిఎస్ ఆధ్వర్యంలో సముద్రాల, రంగరాయ గూడెం,ఇప్పగూడెం గ్రామాల్లో ఏర్పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సీఈవో ముగ్దుమ్ అలీ ప్రారంభించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మాట్లాడుతూ రైతులు దళారుల చేతులలో మోసపోకుండా వారు పండించిన వరి ధాన్యానికి గిట్టు బాటు ధర కల్పిస్తూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్వింటాకు 2203 రూపాయలు గిట్టుబాటు ధర కల్పించడం జరిగిందని ధాన్యం 17 లోపు తేమకలిగి ఉండాలని తెలిపారు. రైతులు పొలాల వద్దనే ధాన్యాన్ని ఎండబెట్టి తూర్పాల పట్టి కొనుగోలు కేంద్రాలను తీసుకు రావాలని పేర్కొన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా తమ ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకవచ్చి గిట్టుబాటు ధర పొందాలన్నారు. నిర్వాహకులు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. కాంటా అయిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు దీపక్, ప్రదీప, ఈశ్వరి, పంచాయతీ కార్యదర్శి తిరునగరి శ్రీకాంత్, వేణుగోపాల్, సీసీలు యాదగిరి, యాకయ్య, ఉమ, రజని, కంప్యూటర్ ఆపరేటర్ మహేందర్, రైతులు, ఐకేపీ మహిళలు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాల్లోనే గిట్టుబాటు ధర

ప్రజాపక్షం/రాయపర్తి: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల లోనే రైతులకు గిట్టు బాటు ధర లభిస్తుందని తహసిల్దార్ ఎం శ్రీనివాస్, ఎంపిడిఓ కిషన్, ఏపీఎం కిరణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం అన్నారు. బుధవారం మండలం లోని సన్నూరు, జయరాం తండ, మైలారం, రాయపర్తి, మైలు నగరం, తిరుమలాయ పల్లి తదితర గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను మైలారం లో ఎంపిడిఓ కిషన్, రాయపర్తి లో తహసిల్దార్ శ్రీనివాస్, తిర్మలా యపల్లి లో మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం, సన్నూర్ లో ఏపిఎం కిరణ్ కుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంట దళారులకు అమ్మి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, ఇల్లంద మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ ముద్రబోయిన వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పాశం నరోత్తం రెడ్డి, గజవెల్లి ప్రసాద్, గుడి మైబు రెడ్డి, తిరుమలా యపల్లి ఎస్సీ సెల్ అధ్యక్షుడు వశపాక ఎల్లయ్య, గడ్డం శీను, వశపాక కుమారస్వామి, అన్నెపు సోమయ్య, వశపాక మల్లయ్య, గుర్రం నాగయ్య, భాష బోయిన నాగరాజు మహిళా సంఘం సభ్యులు రాణి, రమ్య, ఆయా గ్రామాల సిఏలు యకయ్య, సీసీ లు మహిళా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



# దొడ్డి కొమురయ్య పోరాటం స్ఫూర్తిదాయకం

ప్రజాపక్షం/రఘునాథపల్లి: తెలంగాణ తొలి దశ ఉద్యమంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం దొడ్డి కొమురయ్య చేసిన పోరాటం స్పూర్తిదాయకమని కేవైపీఎస్ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి, రఘునాథపల్లి ఎంపీటీసీ పేర్నె ఉషారవి అన్నారు. బుధవారం దొడ్డి కొమురయ్య 97వ జయంతి వేడుకలను ఉషారవి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కురుమ సంఘం భవనంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య స్పూర్తితో యువత విద్య, రాజకీయాలలో ముందుండి కురుమ రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కేవైపీఎస్ జిల్లా అధ్యక్షులు పేర్నె రవి, ద్యావర యాకయ్య, గుండా వెంకటయ్య, అబ్బసాయిలు, మాల యాకయ్య, పేర్నె నర్సింహులు, బడితె శ్రీనివాస్, బాలబోయిన శ్రీనివాస్, కొలుపుల నాగరాజు, ద్యావర రంజిత్, బడితె బీరయ్య, మాయ రాములు, దేవర కుమార్, కొమురయ్య, పేర్నె మల్లేష్, ప్రసాద్, లెనిన్, వెంకటేష్, అనిల్, పరుశరాములు, నరసింహులు, రాజు, వీరస్వామి, యాదగిరి, కృష్ణ, అనిల్, నర్సయ్య, శంకరయ్య, పాల్గొన్నారు.



# పోస్టల్ బ్యాలెట్ కోసం వివరాలు అందించాలి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** వివిధ శాఖల్లో పనిచేసే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం శాఖల వారిగా వివరాలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ అందజేసేందుకు గాను ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ శఖూఖల వారిగా పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పేరు, హోదా ఓటర్ గుర్తింపు కార్డు నెంబర్, సెల్ పోన్ వంటి వివరాలతో పూర్తి చేసిన ఫారంను అందజేయాలన్నారు. ఆయా శాఖల వారిగా సిబ్బంది సంఖ్య హోదాలను అడిగి తెలుసుకున్నారు. అక్రిడేషన్ పాత్రికేయులకు పార్లమెంట్ ఎన్నికల కవరేజ్ కొరకు ఆథరైజేషన్ లెటర్‌తో పాటు పోస్టల్ బ్యాలెట్‌ను అందజేస్తామని తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్, ఆర్‌డిఓలు కొమురయ్య, వెంకన్న తదతరులు పాల్గొన్నారు.

పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవిఎం, వివి ప్యాడ్ ర్యాండమైజేషన్



పార్లమెంట్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వయించడం కోసం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ఈవిఎం, వివి ప్యాడ్ యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాష షేక్ తెలిపారు. ఉథవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్ సింగ్‌తో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్ నిర్ధేశించిన మార్గధర్మకాల ప్రకారం పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జనగామ జిల్లాలో మొదటి విడత ఈవిఎం, ర్యాండమైజేషన్ జరిగిందన్నారు. జనగామ, స్టేషన్‌ఘనపూర్, పాలకుర్తి నియోజకవర్గాల్లోని 869 పోలింగ్ కేంద్రాలకు ఆన్‌లైన్ ద్వారా ఈవిఎంల కేటాయింపు జరిగిందన్నారు. మొదటి రాండమైజేషన్‌కు సంబందించిన హార్డ్ కాపీలు, స్టాప్ కాపీలు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో స్టేషన్‌ఘనపూర్, జనగామ ఆర్‌డిఓలు౹ వెంకన్న, కొమురయ్య, కలెక్టరేట్ ఏఓ రవీందర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరావు, తహాశీల్దార్లు, ఈడిఎం దుర్గారావు, ఎన్‌ఐసి జాయింట్ డైరెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, రావెల రవి, ఏగుర్ల బిజయభాస్కర్, విజేందర్, జోగు ప్రకాష్, తేజావత్ అజయ్‌కుమార్, మడిపడిగ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## వడ దెబ్బకు దూరంగా ఉందాం గోడ పత్రిక విడుదల

(మొదటిపేజీ తరువాయి)

3 గంటల మద్య బయటకు రాకూడదని ఒక వేళ తప్పని సరిగా బయటక వెళ్లవలసి వస్తే తలపై టోపి ,రూమాల్ చత్రి లాంటివి దరించాలన్నారు. కళ్లకు చెప్పులు ధరించాలని తరచూ నీళ్లు త్రాగాలని వేళకు భోజనం చేయాలని తెలిపారు. వడ దెబ్బకు గురియైన వ్యక్తిని నీడలోనికి తీసుకు వెళ్లి తడి బట్టతో శరీరాన్ని తుడవాలని కొబ్బరి నీళ్లు ,ఉప్పు కలిపిన మజ్జిగా, నిమ్మరసం ఓఆర్‌ఎస్ ధ్రావాన్ని త్రాగించాలని సూచించారు. తీవ్రమైన వడ దెబ్బకు గురైన వ్యక్తిని 108 వాహన సహాయంతో దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. గాయిత్రి దేవి మాట్లాడుతూ జిల్లా అంతటా ఆరోగ్య సిబ్బంది ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు తెలియజేస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలు ,ఉపకేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలలో ఓఆర్‌ఎస్ జింక్ కార్నర్లను ఏర్పాటు చేశామన్నారు. ఇందుకు సంబందించి క్షేత్ర స్థాయిలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ,ఉపకేంద్రాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు బస్తీ దవాఖానలు ,పల్లె దవాఖానలల్లో వడ దెబ్బ, నివారణ చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగాం అదికారి డాక్టర్ శశాంక్ దేశ్ పాండే, సీనియర్ అసిస్టెంట్ రవి పాల్గొన్నారు.

## సాదరణ వ్యక్తిలా లస్సీ తాగిన ఎంఎల్‌ఎ

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః** ఎమ్మెల్యే అంటే నాలుగైదు కార్లు , మందిని వెంట వేసుకుని తిరుగుతారు. కాని సంగారెడ్డి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే చింతాప్రభాకర్ స్టైలే వేరు ఆర్బాటం లేకుండా ఎమ్మెల్యే అయినప్పటికి బిన్నంగా వ్యవహరిస్తారు. సంగారెడ్డి కోర్టు ఎదురుగా కూల్ డ్రింక్స్ షాపులో సాదారణ వ్యక్తిలా వచ్చి లస్సీ తాగారు. ఇది గమనించిన షాపు యజమాని ఎమ్మెల్యే తన షాపుకు రావడంపై సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వం పాలన కాంగ్రెస్ వంద రోజుల పాలన గురించి కొంత సభాషణ జరిగింది. బీఆర్‌ఎస్ నాయకులు కాసాల బుచ్చిరెడ్డి ,జైపాల్ రెడ్డి, ఆర్ వెంకటేశ్వర్లు ,పీ.నర్సింలున్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు



**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండలంలోని బసవరాజు పల్లి గ్రామంలో గుడుంబా స్థావరాలపై చిట్యాల సిఐ మల్లేష్ ఎస్సై మచ్చ సాంబమూర్తి ఆధ్వర్యంలో బుధవారం దాడులు చేసి గుడుంబాను ధ్వంసం చేశారు. అనంతరం గుడుంబా దారులపై కేసులు నమోదు చేసి తహసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ గుడుంబా తయారు చేసిన, అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సైబర్ నేరాల నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** పెరిగిపోతున్న సాంకేతికతకు తగ్గట్టుగానే, సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీస్ శాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ప్రతీ పోలీస్ స్టేషన్ లో ఒకరిని సైబర్ వారియర్ గా నియమించి వారికి మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులు అందజే యడం జరిగిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నూతనంగా సైబర్ క్రైమ్ డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎన్.సుభాష్ బాబు, ఎస్పి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ సైబర్ నేరాలను నియంత్రించడం, ప్రజలు సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే అన్ని స్థాయిల పోలీస్ అధికారులు సైతం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సైబర్ క్రైమ్స్ పట్ల మరింత అవగాహన కలిగివుండాలని పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ లో సైబర్ సెక్యూరిటీ ప్రతినిధిని కేటాయించామని,



సైబర్ నేరాల బారిన పడిన ప్రజలు వెంటనే 1930 కి కాల్ చేయడం గానే, ఎన్ సి ఆర్ పి పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. బాధితులు ఫిర్యాదులను నమోదు చేసుకుంటేనే గుర్తించడం సులువవుతుందని ఈ సందర్భంగా ఎస్పి కిరణ్ ఖరే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పి, డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్లు వసంత్ కుమార్, రామకృష్ణ, సైబర్ సెల్ కో ఆర్డినేటర్ స్వామి గౌడ్, పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండల కేంద్రంలో సాక్షి విలేకర్ ఆత్మకూరి రాధాకృష్ణ తల్లి అనారోగ్యంతో మంగళవారం మృతిచెందగా అందుబాటులో లేకపోవడంతో బుధవారం పంచాయతీ రాజ్ శాఖ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా వారి వెంట జడ్పిటిసి మార్గం బిక్షపతి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొమండ్ల ఏలేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తుళ్ళ కుమారస్వామి, కౌన్సిలర్లు తోటకూరి రాజమణి, పులి సుజాత రఘు, భూక్య అనిత శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు సిల్వర్ కుమార స్వామి, కంజార్ల రవి, ఎండి రహీం, డివిజన్ అధ్యక్షులు కొండేటి సంపత్,



సింగరబోయిన రాజశేఖర్, నాయకులు పిట్టల రాజు, కంజర్ల మహేష్, సిలువేలు రాజు, గడ్డం కుమార్ స్వామి, కొండేటి మాధవ్, దేవస్థాన డైరెక్టర్ లక్ష్మణ్, గోధుమల మధు, తోటకురి శ్రీధర్, రైతు కన్వీనర్ గుడికందుల నరసయ్య, సాయిలు, కొండేటి భాస్కర్, మేడ అజయ్, నందిపాక భాస్కర్, అరెళ్ళి నాగార్జున, జాగిల వీరస్వామి, భూక్యా రాము తదితరులు ఉన్నారు.

## సహకార సంఘం బోర్డు మహాసభ వాయిదా

**ప్రజాపక్షం/చెన్నారావుపేటః** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహా సభను చైర్మన్ వాయిదా వేసి చేతులు దులుపుకున్నారని విమర్శలు వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలో జోరుగా ప్రచారం సాగుతుంది . మండలంలోని చెన్నారావుపేట పిఏసిఎస్ 67 వ సాదారణ మహాజన సభ సమావేశం మార్చి 26న నిర్వహించాల్సిన సభను చైర్మన




వాయిదా వేయడంలో అంతర్యం దాగుందని సంఘ డైరెక్టర్లే అరోపిస్తున్నారు . సహకార సంఘం సభ్యులకు భరోసా ఇచ్చి అదుకోవాల్సిన సహకార సంఘ పాలక వర్గం సభ్యుల నిర్లక్ష్యంతో సహకార సర్వసభ్య సమావేశం వాయిదా వేయడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు . చైర్మన్ విహార యాత్రలపై శ్రద్ధ సంఘం అభివృద్ధిపై లేదని మండలంలో అరోపనలు వస్తున్నాయి . ఇప్పటికైనా సంఘంలో జరిగే ప్రతి పైస లెక్క సభ్యుల ముందు ఉంచాలని లేని పక్షంలో ధవల వారిగా ఉధ్యమిస్తామని పలు రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు .

**రూ.8 కోట్లు నిల్వ ...రూ.12 లక్షలు స్వాహనా ...?**

గత బిఆర్‌ఎస్ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫి చేసింది కానీ రైతులకు అందించవలసిన రుణాలు సరిగా అందించకపోవడంతో సుమారు 8 కోట్లా రూపాయలు నిల్వ ఉన్నాయని పలువురు సంఘ డైరెక్టర్లు చెబుతున్నారు . ఎనిమిది కోట్లా రూపాయాలు సంఘ చైర్మన్ స్వాహ చేయడానికి ప్రయాత్నం చేస్తున్నారనే అనుమానం సంఘ సభ్యులు వ్యక్తం చేస్తున్నారు . ఇప్పటికై 12 లక్షల రూపాయలు ఏలాంటి తీర్మానం లేకుండా సహకార సంఘం చైర్మన్ వాడుకున్నారని చెప్తున్నారు . సహకార సంఘాన్ని పర్యవేక్షణ చేయాల్సిన జిల్లా సహకార అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని మండలంలో ప్రచారం సాగుతుంది . సహకార సంఘంలో నిధులు పక్కా దారి పట్టకుండా అధికారులు అప్రమత్తమై చర్యలు చేపట్టాలని డైరెక్టర్లు కోరుతున్నారు .

## ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/మల్హర్:** జయశంకర్ జిల్లా మల్హర్ మండలం లోని మల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని చెరువు పూడికతీత ఏపిఓ గిరి హరీష్ పనులను సందర్శించి, కొలతల ప్రకారం పని చేస్తే, ఈ ఆర్థిక సంవత్సరం కూలీల దినసరి వేతనం రూ.272, నుండి 300 రూపాయలకు పెరగడం జరుగుతుందని, ఉపాధి కూలీలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు అన్నారు. ఒక్క జాబ్ కార్డు కీ ఒక్క రోజుకి 300 రూపాయల చొప్పున 100 రోజుల కు 30,000 రూపాయలు పొందవచ్చు అన్ని కూలీలకు వివరించారు. మేట్స్ మరియు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ఆదర్శ (మోడల్) పాఠశాలలో ప్రవేశ పరీక్షలు

**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల కేంద్రంలోని ఆదర్శ (మోడల్) పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి చదివే విద్యార్థులకు ఈ నెల 7న ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్‌పల్ హర్జిత్ కౌర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 నుండి 12 గంటల వరకు,710వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు నిర్వహించబడునని హాల్ టికెట్లు వెబ్‌సైట్ https:/telanganams.cgg.gov.in ను అందుబాటులో ఉంచారని తెలిపారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని సన్మానించిన సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మర్యాద పూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును విజయానికి సమిష్టిగా కృషిచేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పనిచేయాలన్నారు. మెదక్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి సిఎం రేవంత్‌రెడ్డికి కానుకగా ఇస్తామన్నారు. ఈకార్యక్రమంలో సిద్దిపేట యువజనవిభాగం పట్టణ అధ్యక్షుడు గయాసోద్దీన్, అనిల్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వదం



**ప్రజాపక్షం/భూపాలపల్లి టౌన్ :** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాసింపల్లి 13వ వార్డులో గల చర్చి పాస్టర్ మోకిడి డానియల్ రాజు హెళమ్మ దంపతుల కూతురు పూజిత అభితేజ దంపతుల వివాహ వేడుకకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క హాజరై నూతన వధూవరులైనా పూజిత అభితేజ్ దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ డానియల్ కుటుంబ సభ్యులు మోకిడి రాజ్ కుమార్, అనుష, అశోక్, వెంకటస్వామి, రామ్ చరణ్, మనోజ్, చిన్న సంపత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళపల్లి బాలరాజు, గుమాస భూమయ్య, జోరు రాము, జోరు వెంకటస్వామి, బండారి రవి, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల హక్కుల సాధనకు కృషి



**ప్రజాపక్షం/కొండపాకః** భవన నిర్మాణ కార్మికుల హక్కుల సాధనకై కృషి చేస్తానని భవన నిర్మాణ కార్మికుల ఉమ్మడి మెదక్ జిల్లా ఎంపీ అభ్యర్థిగా పోటి చేస్తున్న సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు దుబ్బాల శ్రీశైలం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దుద్దెడ ఎల్లమ్మ గుడి ఆవరణలో మీడియాతో వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో భవన నిర్మాణ కార్మికుల సహకారంతో మెదక్ జిల్లా ఎంపీ అభ్యర్థిగా పోటి చేస్తున్నానని అన్నారు. కార్మికుల పక్షాన ఇప్పటివరకు ఏ ప్రభుత్వం ఆదుకున్న దాఖలాలు లేవన్నారు. కార్మికులందరికి 10 లక్షల బీమాతో పాటు 60 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి ప్రభుత్వం తరుపున నెలకు 3వేల ఆర్థిక ప్రోత్సాహం అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జక్కుల కిషన్, గ్రామ అధ్యక్షుడు పిల్లి భూపాల్, కనకారావు, దేవరాజు, రామచంద్రం, రాజు, నీల, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కే మాదిగల మద్దతు



**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:** మాదిగల సామాజిక అభివృద్ధికి కృషి చేసిన బీఆర్ఎస్ పార్టీకే తమ మద్దతు ఉంటుందని ఎంపి ఎన్నికల్లో తమంతా బీఆర్ఎస్‌కే ఓటు వేస్తామని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దబ్బెట శ్రీనివాస్ అన్నారు. బుధవారం సిద్దిపేట అర్బన్ మీడియా పాయింట్ వద్ద విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాదిగలకు పెద్ద పీట వేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక ఎంపి సీటు కూడా కేటాయించక పోవడం ఏమిటని ప్రశ్నించారు.బీఆర్ఎస్ పార్టీలో అన్ని పదవులు అనుభవించిన కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో చేరడం సకాదన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు ప్రాధాన్యత కల్పించిన బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని కోరారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంగి రాజు,పుల్లూరి మహేందర్,పెండెల సంతోష్,రాజేందర్,ప్రశాంత్,రాజు,పాల్గొన్నారు.

## జాతీయ రహదారి ఎన్.హెచ్ -65 ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు



**ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధిః** సంగారెడ్డి, పటాన్ చెర్వు ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన ట్రాఫిక్ నియంత్రణకు చర్యలను ఎస్పీ చెన్నూరి రూపేష్ పరిశీలించారు. కంది ,లక్డారం ,ఇస్నాపూర్, చౌరస్తా ,పటాన్ చెర్వు బస్ స్టాప్ వద్ద రోజు భారీగా ట్రాఫిక్ జామ్ అవుతూ వాహనదారుల ఇబ్బందులకు గురి అవుతున్నారని ,ఈ సమస్యను అధిగమించడానికి సంగారెడ్డి ,పటాన్ చెర్వు ట్రాఫిక్ పోలీసులు కొత్తగా యుటర్న్ లను ఏర్పాటు చేసి ,ట్రాఫిక్ రద్దీని నియంత్రించడం జరిగిందని ,కొత్తగా ఏర్పాటు చేసిన యుటర్న్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా పరిశీలించారు. వాహనాదారులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లి దండ్రులు తగు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# మంత్రి దామోదర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ఎంపిపి

**ప్రజాపక్షం/జహీరాబాద్:** సంగరెడ్డి జిల్లా శాసనసభ పరిధి జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్కల్ మండల ఎంపిపి అధ్యక్షురాలు శ్రీమతి అంజమ్మ తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంపిపి కుమారుడు రత్నం, మండలంలోని గంగ్వార్ గ్రామ వార్డు సభ్యులు నగేష్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరికల కార్యక్రమం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఏ చంద్రశేఖర్ పర్యవేక్షణలో సాగింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు వాగ్దానాల పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లుగా ఎంపీపీ అంజమ్మ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, జహీరాబాద్, మెదక్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని వివిధ నియోజకవర్గాల్లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలబోతుందని, కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల కార్యకర్తలందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ పిలుపునిచ్చారు. గత వారం క్రితం న్యాల్కల్ మండల వైస్ ఎంపిపి మొహమ్మద్ గౌసోద్దీన్, జిల్లా నాయకులు మొహమ్మద్ రఫీయోద్దీన్ కూడా బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, గత పక్షం రోజుల క్రితం న్యాల్కల్ మండలంలోని గుంజేటి గ్రామ ఎంపిటిసి, జేకే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ బీమా దేశెట్టి పాటిల్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి జహీరాబాద్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి బిబి పాటిల్, జిల్లా బీజేపీ అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో జహీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ మంత్రి చంద్రశేఖర్, న్యాల్కల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి. శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



## నూతన జాతీయ విద్యా విధానం రద్దుచేయాలి

**ప్రజాపక్షం/వరంగల్:** కేంద్రం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం రద్దుచేయాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి అన్నారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని శివనగర్ ఏసీరెడ్డి నగర్ ఎస్ఎఫ్ఐ ఆఫీస్ నందు ఎస్ఎఫ్ఐ 36వ వరంగల్ జిల్లా మహాసభల సందర్భంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్‌మూర్తి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. బిజెపి ప్రభుత్వం తన అంతర్గత ఏజెండా అమలుకోసమే నూతన జాతీయ విద్య విధానాన్ని తీసుకువచ్చిందని, రాజ్యంగా స్ఫూర్తికి విరూద్ధంగా చరిత్రను మార్చి మహనీయుల చరిత్రను కానరాకుండా నూతన విద్యా విధానంలో భూత వైద్యాన్ని, మత మౌడ్యాన్ని చొప్పించి విద్యలో సైంటిఫిక్ టెంపర్మెంట్ లేకుండా చేస్తుందని దీని వల్ల విద్యా రంగానికి పెద్ద ప్రమాదం పొంచి ఉందని, ఈ చట్టంలో భాగంగా ప్రభుత్వ విద్యారంగాన్ని కార్పొరేట్ దారాదత్తంచేస్తూ... ఈరోజు అనిల్ ంబానీ, అదానిలాంటి



దిగ్గజం విద్యారంగానికి ప్రవేశించి దేశంలోని ప్రతి రాష్ట్రంలో ప్రైవేట్ యూనివర్సిటీ ప్రతిపాధనకు ముందుకు వచ్చారని, దీనివల్ల పేద బడుగు బలహీన వర్గాలకు చదువు అందని ద్రాక్షలా మారుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చుక్క ప్రశాంత్ యాదవ్, ప్రశాంత్, ఉపాధ్యక్షుడు శివరాత్రి, అనిల్, వినోద్, కళ్యాణ్, సహయ కార్యదర్శి ఆరా రాకేష్, అక్షిత, నాయకులు మహేష్, రాహుల్, గణేష్, సమీర్, నిక్షిప్త, హంస, భూమిక, హ్రజత్ పాల్గొన్నారు.

## సరిహద్దు పల్లెల్లో పోలీసుల నిఘా..

**ప్రజాపక్షం/వాజేడుః** సరిహద్దు పల్లెలలో ఖాకీలు నిఘా కట్టుదిట్టం చేశారు. ఛత్తీస్‌గడ్‌లో జరుగుతున్న వరుస ఎన్‌కౌంట్‌లో మావోయిస్టులు మృతి చెందడంతో ఏజెన్సీ గ్రామాల్లో భయాందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో వాజేడు ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏజెన్సీ గ్రామాలపై గట్టి నిఘా పెట్టి ఏజెన్సీ గ్రామాల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలు నిర్వహిస్తున్నారు. గ్రామస్తులతో మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వద్దనిన అసాంఘిక శక్తులకు ఎవరైనా గ్రామాల్లో సంచరించినట్లయితే వెంటనే సమాచారం అందించాలని అన్నారు. అదేవిధంగా వాజేడు మండలం ప్రగల్లపల్లి గ్రామం వద్ద వెంకటాపురం, భద్రాచలం, ఏటూరునాగారం, ఛత్తీస్‌గడ్ వెళ్లు వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేపట్టారు. అలాగే ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ ప్రయాణికుల బ్యాగులను సైతం



తనిఖీ చేసి ఛత్తీస్‌గడ్‌లో జరిగిన ఎన్‌కౌంట్ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమై మావోయిస్టు కదలికలపైన నిఘా పెట్టి మావోయిస్టు ప్రభావిత గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు తనిఖీలు చేపడుతూ గిరిజనులను ఎప్పటికప్పుడు ప్రలోభాలకు లోనవ్వకుండా అవగాహనలు కల్పిస్తున్నారు. అలాగే గిరిజనులకు సైబర్ క్రైమ్‌లపై అవగాహన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్‌పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

## గిరిజనులకు ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కల్పించాలి

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** గుత్తికోయ గిరిజనులకు ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవార జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ములుగు సామాజిక ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ మండలం పరిధిలోని తొర్రిచింతలపాడు గుత్తికోయ గ్రామానికి చెందిన ఇద్దరి కవలలకు జన్మనిచ్చిన గుత్తికోయ బాలింత మహిళకు ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, ఆరోగ్యం పరిస్థితిని కలెక్టర్ స్వయంగా మహిళను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుత్తికోయ గిరిజన గ్రామాలలో మహిళలకు రెవెన్యూ పోలీస్, వైద్యాధికారుల సమన్వయంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు కల్పించాలని సూచించారు. మహిళలు ప్రెగ్నెన్సీ విషయంలో జాగ్రత్త పాటించాలని సొంత వైద్యంతో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చికిత్స చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా గుత్తికోయ గ్రామాలపై ఆశ వర్కర్స్ ఏఎన్ఎంలు అప్రమత్తంగా ఉండాలని గర్భిణీ స్త్రీల విషయంలో పూర్తి వివరాలు స్థానిక ప్రాథ



మిక ఆరోగ్య కేంద్రాలలో నమోదు చేయాలని, డెలివరీ సమయంలో వారితో మాట్లాడి ముందుగానే ఆరోగ్య కేంద్రాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆలేం అప్పయ్య, సామాజిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలి



**ప్రజాపక్షం/కొమురవెల్లిః** సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జాంగిర్‌ను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు.బుధవారం ఐనాపూర్ గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశం అత్యంత క్లిష్ట పరిస్థితులలో ఉన్నదని దేశాన్ని పాలిస్తున్న నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వం దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందన్నారు.బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద కార్పొరేటీకరణ ప్రైవేటీకరణ విధానాలపై నికరంగా పోరాటం చేస్తున్న పార్టీ సిపిఎం పార్టీ అన్నారు.పార్లమెంటులో వామపక్షాల బలం తగ్గడంతో గత పది సంవత్సరాల కాలం నుండి కార్పొరేట్ శక్తులు వారికి అనుకూలమైన చట్టాలు పార్లమెంటులో ఆమోదించుకున్నాయని దీనితో దేశంలో ప్రజానికం రైతాంగం కార్మిక వర్గం అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పుల్లంపల్లి సాయిలు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చేట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, అత్తిని శారద, తాడూరు రవీందర్, తేలు ఇస్తారి, నరసవ్వ, రాజు, యాదగిరి, పోశయ్య, ఎల్లయ్య, పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌ను కలిసిన నరేన్ ట్రస్ట్ చైర్మన్



**ప్రజాపక్షం/గజ్వేల్ :** నరేన్ ట్రస్ట్ చైర్మన్ చాగండ్ల నరేంద్రనాథ్ బుధవారం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో గత రెండు దశాబ్దాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద ప్రజల మన్ననలు పొందిన నరేంద్రనాథ్ మెదక్ పార్లమెంటు స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థిత్వం ఆశించారు. అయితే గతంలో నీలం మదుకు ఇచ్చిన హామీ మేరకు ఎఐసిసి మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా ఆయనను ప్రకటించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ నరేంద్రనాథ్ ఎలాంటి నిరాశ చెందకుండా సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ నీలం మధు విజయంలో తన వంతు భాగస్వామ్యం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు, కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు,పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు



**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండల కేంద్రానికి చెందిన శనిగరపు దేవిఆనందం కూతురు వెన్నెల వెడ్స్ హరీష్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, ఈ కార్యక్రమంలో గణపురం మండల పరిషత్ కోఆప్షన్స్ సభ్యులు చోటే మియా, వాణిజ సెల్ మండల అధ్యక్షులు కట్కూరి శ్రీనివాస్, మాజీ సొసైటీ చైర్మన్ కాల్వ రామ్ రెడ్డి, మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, సీనియర్ నాయకులు మామిళ్ల మల్లికార్జున్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ,పోశాల మహేష్ గౌడ్, నాయకులు దుడపక దుర్గయ్య, తిక్క సంపత్ చిలువేరు ఓదకర్, గంధం ఓధాకర్, సాంబయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్య మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసిన



**ప్రజాపక్షం/జహీరాబాద్:** నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం, ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ను తెలంగాణ రాష్ట్ర నూతన ఎఫ్డిసి చైర్మన్ గిరిధర్ రెడ్డి, లింగాయత్ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బౌగి మల్లిఖార్జున్ శాలువకప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కర్ విజయం కోసం బాగా కష్టపడి పని చేసి నూతన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు.

## గంజాయి కల్తీకల్లును నిర్మూలిద్దాం



**ప్రజాపక్షం/నిజాంపేట్:** డ్రగ్స్ గంజాయి కల్తీకల్లును నిర్మూలించాలని నిజాంపేట పోలీసులు తెలిపారు. నిజాంపేట మండల కేంద్రంలోని తాహాసిల్దార్ కార్యాలయంకు బుధవారం రోజున వాల్ పోస్టర్ లను అతికించడం జరిగింది. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ మాట్లాడుతూ మండలంలో ఎక్కడ గంజాయి లభించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని యువకులు గంజాయికి అలవాటు పడకూడదు అన్నారు. డ్రగ్స్ కల్తీకల్లు డజో ఫామ్, క్లోరోఫామ్ , సంబంధించిన సమాచారాన్ని అందించాలనుకుంటే 8712671111 నంబర్ కు సమాచారం అందించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ శ్వేత, కానిస్టేబుల్ నాగరాజు, రజాక్, పాల్గొన్నారు.

# వరంగల్ ఎంపిని గెలిపించి సోనియా గాంధీకి కానుక ఇవ్వాలి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** వరంగల్ పార్లమెంటు స్థానాన్ని గెలిపించుకొని సోనియా, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి లకు కానుకగా ఇవ్వాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి రూరల్, పట్టణ ముఖ్య కార్యకర్తలతో వేరు వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాలకు భూపాలపల్లి రూరల్, పట్టణ అధ్యక్షులు సుంకరి రామచంద్రయ్య, ఇస్లావత్ దేవన్ లు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ,వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేయకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ గెలుపు కొరకు అహర్నిశలు కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు తప్పకుండా అవకాశాలు వస్తాయని అన్నారు. ఈ సమావేశాలల్లో డిసిసి అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి గాదర్ల అశోక్, పీసీసీ సభ్యులు చల్లూరి మధు, పరకాల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చాడ రఘునాథ్ రెడ్డి, జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య రామినేని రవీందర్, అప్పం కిషన్, పిప్పాల రాజేందర్ సాంబమూర్తి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, పలు గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటిసిలు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఢిల్లీలో లేదు... గల్లీలో లేదు కాంగ్రెస్‌ది భస్మాసుర హస్తం...

**ప్రజాపక్షం/మద్దూరు/ధూళ్మిట్ట:** భర్యా భర్తలవి,రాజకీయ నాయకులవి, సినిమావాళ్లవి ఫోన్లను ట్యాపింగ్ చేసి వినడమంత దౌర్భాగ్యం ఎక్కడాలేదని, బ్యాక్‌మెలింగ్ రాజకీయాలకు పాల్పడ్డ బీఆర్ఎస్ పార్టీ ఢీల్లీలో లేదు నేడు గల్లీలో కూడలేదని, అలాగే కాంగ్రెస్ పార్టీది అభయహస్తం కాదని భస్మాసుర హస్తం మని భువనగిరి బీజేపి పార్లమెంట్ సభ్యులు, బిజెపి రాష్ట్ర నాయకులు బూర నర్సయ్య గౌడ్ పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా ఉమ్మడి మద్దూరు ధూళ్మిట్ట మండలాల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలాల బిజేపీ ముఖ్య నాయకులతో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బైరాన్‌పల్లి బురుజు వద్ద బైరాన్‌పల్లి అమరవీరులను స్మరిస్తూ నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు పలువురికి శాలువాలలతో సన్మానించారు. తోర్నాల, ధూళ్మిట్టలో గౌడ సంఘం నాయకులతో కలసి మాట్లాడారు. ఈ సందర్బంగా బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ... భారతదేశమంతా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొంది స్వేచ్ఛా వాయెవులు పీల్చుతున్న తరుణంలో కూడ తెలంగాణ ప్రాతంలో నైజాం పాలనలో ఉన్న ప్రజలు మాత్రం ఎప్పుడు ఏం జరుగుతుంతోనని ప్రతిక్షణం భయం నీడలో బిక్కుబిక్కుమంటూ గడిపారని, నిజాం పాలనలో ప్రజలు తీవ్రమైన దోపిడీ, పీడన, అణిచివేతకు గురయ్యారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రజలు అందరు కృసిచేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి సారి ఎన్నికల సమయంలో మాత్రమే నీళ్లు నిధులు నియామకాలు గుర్తకు వచ్చే బిఆర్ఎస్, కాంగ్రేస్ నాయకుల గారడి మాటలతో మభ్యపెడుతూ...ఇచ్చిన వాగ్దానాలను ఎన్నికల తర్వాత ఆచరణలో మాత్రం చూపడంలేదని, బిజెపి ప్రభుత్వంలో భారత దేశ ప్రధాని నరేంద్రమోడీ ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలకు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల్లో వ్యతిరేకత ఉందని, రానున్నది కేంద్రంలో బిజెపి ప్రభుత్వమేనని బూర నర్సయ్య గౌడ్ అన్నారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి సంక్షేమ పథకాలను ప్రపంచ దేశాలు గుర్తించాయని, మోడి పాలనలో తెలంగాణ రాష్ట్రంకూడ సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తుందని, ఈ కార్యక్రమంలో ఉమ్మడి మద్దూరు మండల బిజెపి పార్టీ నాయకులు ఎంపిటీసీ కూరేళ్ల రాజు, బిజేపీ జిల్లా కార్యదర్శి బూరుగు సురేష్, బిజెపి పార్టీ ఉమ్మడి మద్దూరు, ధూళ్మిట్ట మండలాల అధ్యక్షులు బిజెపి నాయకులు మండల పార్టీ ముఖ్యనాయకులు తదితరులు పాల్గోన్నారు.



## పారదర్శకంగా మొదటి దశ ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** పారదర్శకంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐటిడిఏ పిఓ చిత్రామిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జితతో కలిసి జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాటి ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిర్ధేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టామని అన్నారు. మన జిల్లాలో ఉన్న ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 303 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, మన జిల్లాలో 378 బ్యాలెట్ యూనిట్లు, 378 కంట్రోల్ యూనిట్లు, 424 వివి ప్యాట్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజల అభీష్టం మేరకు వివిధ పక్షాలకు చెందిన అభ్యర్థులు విజయం సాధిస్తారని, ఈవిఎం యంత్రాలపై అనవసరపు వదంతులు, అపోహాలు ప్రచారం అవుతున్న నేపథ్యంలో మరింత పారదర్శకత తీసుకొని వచ్చేందుకు ర్యాండమైజేషన్ ప్రక్రియ ఎన్నికల కమిషన్ ప్రారంభించిందని, ఈవిఎం యంత్రం ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో వెళ్తుందో ఆన్‌లైన్ ఎన్నికల కమిషన్ రూపొందించిన సాఫ్ట్‌వేర్ మాత్రమే నిర్ధేశిస్తుందని అన్నారు. మొదటి ర్యాండమైజేషన్ సంబంధించి హర్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించామని, నియోజకవర్గ కేంద్రంలో ఉన్న స్ట్రాంగ్ రూం తరలించే సమయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక తహసీల్దారు విజయభాస్కర్, తాడ్వాయి తహసీల్దారు రవీందర్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దారు విజయ్, అనిస్ ఫాతిమా, ఎన్నికల సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ముగ్గురు బిఆర్ఎస్ కౌన్సిలర్లు

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట మున్సిపాల్టీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు బుధవారం సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గత కొంత కాలంగా మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్స్‌వైఖరిపై అసంతృప్తితో ఉన్న మున్సిపల్ కౌన్సిలర్లు సాకి బాల్‌లక్ష్మి ఆనంద్, ముత్యాల శ్రీదేవి బుచ్చిరెడ్డి, రియాజ్‌లు బిఆర్ఎస్ పార్టీ కార్యకలపాలకు దూరంగా ఉంటున్నారు. దీంతో మున్సిపల్ కౌన్సిలర్లు త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ప్రచారం జరిగింది. స్థానిక ఎంఎల్‌ఎ హరీష్‌రావు కౌన్సిలర్లను పిలిచి నచ్చచెప్పినప్పినప్పటికి వారి వైఖరిలో మార్పు రాలేదు. ఈక్రమంలో గురువారం ఉదయం మాజీ ఎంఎల్‌ఎ మైనంపల్లి హన్మంత్‌రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్తి నీలం మధు, సిద్దిపేట అసెంబ్లీ ఇంచార్చి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్‌ల ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. మంత్రి కొండ సురేఖ, సిఎం రేవంత్‌రెడ్డిని కలసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సిఎం రేవంత్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో సిద్దిపేట జిల్లా నేతలు దుబ్బాక ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు బొమ్మల యాదగిరి, గయాసోద్దీన్, షాబోద్దీన్ పాల్గొన్నారు.



## కల్తీ పాల తయారీ కేంద్రం గుట్టు రట్టు చేసిన సంగారెడ్డి పోలీసులు



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః** కల్తీ పాల తయారీ కేంద్రం సంగారెడ్డి పోలీసులు గుట్టు రట్టు చేసారు. ప్రజల ప్రాణాలకు హాని కలిగించే కృతమ పాల తయారీ కేంద్రం సీజ్ చేశారు. హత్నూర లోకల్ పోలీసుల సంయుక్త ఆపరేషన్ లో కృతమ పాల తయారీ కేంద్రం గుర్తించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలోని హత్నూర మండలం గోవిందరాజ్ పల్లి గ్రామంలో బోమ్మ శంకరయ్యకు సర్వే నెంబర్ 4,5 లో 3.23 ఎకరాల వ్యవసాయ భూమి కలదు. అందులో 30 గుంటలలో 70 ముర్ర జాతి ఆవులతో డైరీ ఫార్మ్ నడుపుతున్నాడు. అందులో 7 మంది బీహార్ కార్మికులు కూలీలుగా పనిచేస్తున్నారు. బొమ్మ శంకరయ్య, అతని కొడుకు రాఘవేందర్ తప్పుడు మార్గంలో అధిక డబ్బులు సంపాదించాలని దురాశతో ఇద్దరు బీహారీ కార్మికుల సహాయంతో పాల పౌడర్ ,రెండు లీటర్ల రజని అయిల్ ,రెండు లీటర్ల పాల తో టే మిక్స్ చేసి 30 లీటర్ల పాలను తయారు చేసేవారు. జిల్లాలో ఏలాంటి చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు తెలిపారు. నిందితులు బొమ్మ శంకరయ్య, తండ్రి లక్ష్మ య్య కులం పద్మశాలి, బొమ్మ రాఘవేందర్ తండ్రి శంకరయ్య, పద్మశాలి, అరిగె వినయ్ కుమార్ తండ్రి శివరాములు పద్మశాలి, మతోష్ రాయ్, తండ్రి సత్యనారాయణ రాయ్, కులము యాదవ్, బికాష్ కుమార్ తండ్రి ధను రాయ్, కులము రాయ్ లు ఈ కార్యక్రమంలో ఎసీపతో సహా పటాన్‌చెర్వు డిఎస్పీ రవీందర్‌రెడ్డి, ఫుడ్ ఇన్స్పెక్టర్ ఎంఆర్ఓ పరీన్ షేక్, జిన్నారం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుదీర్, కుమార్ సీసీయస్, ఇన్స్పెక్టర్ కిశోర్, తదితరులున్నారు.

## బిజెపి, జిల్లా కార్యదర్శి గా సామల యాదగిరి నియామకం



**ప్రజాపక్షం/కొల్చారం:** మెదక్ జిల్లా బిజెపి కార్యదర్శిగా శ్యామల యాదగిరిని నియమించారు. మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కొల్చారం మండలం రాంపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, ప్రస్తుత యం పి టీ సి శ్రీ సామల యాదగిరి గారిని బిజెపి జిల్లా కార్యదర్శి నియమించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల అధ్యక్షులు పాతురి దయాకర్ గౌడ్, రాంపూర్ బూత్ అధ్యక్షులు ఆకుల కృష్ణ,కిష్టాపూర్ బూత్ అధ్యక్షులు ఎంచర్ల శేఖర్ యాదవ్, రాంపూర్ మాజీ ఉపసర్పంచ్ రాంపూర్, ఐటీ సెల్ కన్వీనర్ డాకమ్మ శేఖర్, శ్రీశైలం, నెల్లి కృష్ణ, కుమ్మరి ప్రసాద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేత



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో బుధవారం రోజున జాతీయ గ్రామీణఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగ సాయి చెరువు పూడిక తీత పనులు జరుగుతున్నాయి. ఈ పనులకు రోజుకు 125 మంది వరకు కూలీలు పనిచేస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరిఫ్ హుస్సేన్ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రేమలత ఆధ్వర్యంలో వేసవి కాలం దృష్ట్యా కూలీలకు పని ప్రదేశం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్సంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశా వర్కర్ గౌరి, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

## బిఎస్‌సి సంగరెడ్డి జిల్లా అధ్యక్షుడిగా శశికాంత్



**ప్రజాపక్షం/జహీరాబాద్:** బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా బంగ్లా మీర్జాపూర్ గ్రామానికి చెందిన యువ నాయకులు శశికాంత్ గిర్కల ని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మంద ప్రభాకర్ ఎన్నుకుంటు నియామక పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన సంగరెడ్డి జిల్లా బీఎస్పీ అధ్యక్షుడిగా ఎన్నికైన శశికాంత్ గిర్కల మాట్లాడుతూ త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ మరియు మెదక్ పార్లమెంట్ అభ్యర్తుల గెలుపునకు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి కలిసికట్టుగా కృషి చేస్తామని, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ స్థాయిలో పూర్తిగా కమిటీలు ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సెంట్రల్ కో ఆర్డినేటర్ మంతపురం బాలన్నా, రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ గొల్ల లకు కృతజ్ఞతలు తెలిపారు. బిఎస్పి జిల్లా అధ్యక్షులగా నియమితులైన శశికాంత్ గిర్కలను జిల్లా లోని ముఖ్య నాయకులు అభినందించారు.

## కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు



**ప్రజాపక్షం/కొల్చారం:** మెదక్ జిల్లా కొల్చారం మండలం నైన్ జలాల్ పూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాయకులు ఆవుల రాజి రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు చిలుముల సుహాసిరెడ్డి ఆదేశాల మేరకు నై జలాల్పూర్ గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కౌడిపల్లి డివిజన్ ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ చిన్న రాయన్న, ఎం.జలాల్పూర్ గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఉపసర్పంచ్ దాసు రాములు, జలాల్పూర్ ఊర చెరువు ఆయకట్టు మాజీ చైర్మన్ నాయిని వెంకట్ నర్సింలు, మాజీ వార్డ్ మెంబర్ కొప్పుల విట్టల్, బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేవి సింగ్ నాయక్, శంకర్ నాయక్, సుమన్ నాయక్ తదితరులకు కాంగ్రెస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్, కాంగ్రెస్ పార్టీ కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్,, పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేయాలి




**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** జిల్లాలో ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేయాలని,గతం లో పోలింగ్ తక్కువగా నమోదైన ప్రాంతాన్ని పోలింగ్ కేంద్రాన్ని గుర్తించి, తక్కువ పోలింగ్ నమోదుకు గల కారణాలపై సర్వే నిర్వహించాలని మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.ఓటు అవగాహనపై స్వీప్ విస్తృతమైన అవగాహన కల్పిస్తుందని జిల్లా వ్యాప్తంగా జనాభా రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఓర్డింగులు, కళాజాత, స్వీప్ మొబైల్ వెహికల్స్ ద్వారా ప్రచారం చేయాలని, ఆరవ తేదీ నుంచి కళా జాత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని త్వరలో 5 కేరన్ నిర్వహణ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని కలెక్టర్ ఛాంబర్ లో బుదవారం స్వీప్ మెదక్ జిల్లా కోర్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. లోక్ సభ ఎన్నికల నేపద్యం లో మెదక్, నర్సాపూర్ లోక్ సభ నియోజక వర్గ పరిధి సంబంధించి స్వీప్ 2024(సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ ఎలక్ట్రల్ పార్టిసిపేషన్) కార్యక్రమం లో ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని అలాంటి ఓటును ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, ఓటు హక్కు ప్రాముఖ్యతను గురించి ప్రజల్లోకి విస్తృతం గా తీసుకెళ్లి ఓటింగ్ శాతం పెరగడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వీప్ మెదక్ జిల్లా కోర్ కమిటీ సభ్యులు జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, జడ్పీ సీఈవో ఎల్లయ్య , జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎంఎల్‌ఏ



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** మండల కేంద్రంలోని సాక్షి పత్రిక విలేకరి ఆత్మకూరు రాధాకృష్ణ, వెంకటేశ్వర్లు తల్లి ఆత్మకూరు రాజమణి అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు. బుధవారం మృతుని కుటుంబ సభ్యులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు మైసా సురేష్, కౌన్సిలర్ సుధీర్, తుమ్మల రవీందర్, మాజీ కౌన్సిలర్ శ్రీలత, టీపీసీసీ మాజీ జనరల్ సెక్రటరీ మార్నేని వెంకటేశ్వర్ రావు, మాజీ జడ్పీటీసీ కొమ్మగోని ప్రభాకర్, నియోజకవర్గ సీనియర్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, అప్సర్, చింత ప్రకాశ్‌తో టౌన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండల పరిధిలోని చెన్నారం గ్రామ మాజీ ఎంపీటీసీ బర్ల బాబు తల్లి బర్ల యాకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఇదే గ్రామానికి చెందిన కట్ట వెంకటమ్మ మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మృతదేహాలకు పూలమాల వేసి వార కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, వర్ధన్నపేట నియోజకవర్గ సీనియర్ నాయకుడు కొమ్మగోని ప్రభాకర్, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, చింత ప్రకాష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలను తనిఖీ చేసిన టీఎస్ఐఐసీ మేనేజింగ్ డైరెక్టర్



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మనోహరాబాద్ మండలం లోని కొండాపూర్ పారిశ్రామికవాడలో టీఎస్ఐఐసీ మేనేజింగ్ డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి పలు పరిశ్రమలను తనిఖీ చేశారు. కొండాపూర్ ఇండస్ట్రియల్ పార్క్ కార్యవర్గ సంఘం విజ్ఞప్తి మేరకు టీఎస్ఐఐసి మేనేజింగ్ డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి తన బృందంతో కలిసి బుధవారం ఇండస్ట్రియల్ పార్కును సందర్శించారు. అందులో భాగంగా పరిశ్రమ యాజమానుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తక్షణ పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా 6 నెలల లోపు సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో అన్ని పరిశ్రమలకు విద్యుత్ కనెక్షన్ అందిస్తామన్నారు. అర్హతల మేరకు పారిశ్రామికవేత్తలకు ఈవోటి ఒక సంవత్సరం గడువు పొడిగిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పరిశ్రమ యాజమాన్యుల సంఘం సభ్యులు మాట్లాడుతూ పరిశ్రమ దీర్ఘకాల సమస్యలకు పరిష్కారం చూపినందుకు మేనేజింగ్ డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సాయి కృష్ణ ప్లాస్టిక్ ఇండస్ట్రీ ఎండి శ్రీకాంత్ ఆధ్వర్యంలో టీఎస్ఐఐసి అగ్ర అధికార బృందానికి శాలువాలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ జి.వి సుబ్రమణ్యం, జాయింట్ సెక్రెటరీ ఏ.సాంబశివరావు, వైస్ ప్రెసిడెంట్ ఎం.శ్రీకాంత్, కోశాధికారి సిహెచ్ అశోక్ కుమార్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు సిహెచ్ సత్యనారాయణ, నవనీత్ కుమార్, జైన్, కొండాపూర్ ఓనర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, పరిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## మెదక్ పార్లమెంట్ నేతలతో సిఎం రేవంత్ ప్రత్యేక సమావేశం



**ప్రజాపక్షం/గజ్వేల్:** మెదక్ పార్లమెంటు పరిధి లోని ఆయా నియోజకవర్గాల ఇన్చార్జిలతో సీఎం రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గెలుపు అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం చేపడుతున్న వివిధ పథకాలపై ప్రజల్లో చైతన్యం చేయాలని ఆయన సూచించారు. మెదక్ స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ విజయం కోసం పార్టీ శ్రేణులను ఐక్యం చేస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అంతేగాకుండా ఎలాంటి గ్రూపులు, వర్గాలు లేకుండా గెలుపే లక్ష్యంగా, ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుకొని పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే రోహిత్ రావ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కార్పొరేషన్ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, నేతలు ఆవుల రాజిరెడ్డి, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాగా అంతకు ముందుగా సీఎం రేవంత్ రెడ్డి తో జిల్లా ఇంచార్జి, మంత్రి కొండా సురేఖ, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి సమావేశమయ్యారు.

## బిజెపిలో చేరిన శ్రీరామ్ యూత్ సభ్యులు



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** అల్లాదుర్గం పట్టణ శ్రీరామ్ యూత్ అసోసియన్ సభ్యులు 50 మంది బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం ఆధ్వర్యంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరారు. సందర్భంగా ఎంపీ బీబీ పాటిల్ వారిని సాధారణంగా కాషాయకాండ కప్పి పార్టీలో కి ఆహ్వానించారు. పట్టణ టిఆర్ఎస్ వార్డు సభ్యులు వడ్ల దుర్గేష్, శ్రీరామ్ యూత్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు దుర్గేష్, సత్య నారాయణ కార్యదర్శి నరసింహులు, ఆధ్వర్యంలో సభ్యులు బిజెపిలో చేరారు.

## జనగామ కలెక్టర్‌ను విధుల నుండి తప్పించాలి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** రాజకీయ పార్టీలను అగౌరవ పరిచే విధంగా వ్యవహరిస్తున్న జనగామ జిల్లా కలెక్టర్‌ను విధుల నుండి తప్పించాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల విషయంలోనే సువిద గురించి మాట్లాడేందుకు వెళ్లిన తమ పట్ల అసహనం వ్యక్తం చేశారన్నారు. కలెక్టరేట్‌కు వచ్చిన తరువాత తాము వెళ్లి కలుస్తామని తెలపగా తాను రాజకీయ పార్టీలో మాట్లాడేది లేదని తేల్చి చెప్పారని, చివరకు ఇద్దరి అవకావం ఇవ్వడంతో వెళ్లి మాట్లాడగా అసహనం వ్యక్తం చేశాడన్నారు. తాము కలెక్టర్‌పై అదే రోజు డిసిపి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. జనగామ కలెక్టర్ మాత్రం దురుసుగా ప్రవర్తించడం సరియైంది కాదన్నారు.